(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY

ప్రజావేదిక విలేకరులు ప్రజావేదిక
కావలెను
అనతికాలంలోనే అశేష ప్రజా దరణ పొందుతున్న నేటి తెలుగు డిజిటల్ దిన పత్రిక ప్రజావేదిక
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును
ఉమ్మడి ఖమ్మం జిల్లా లో
నియోజకవర్గాల వారిగా ఆర్.సి ఇంచార్జిలు
మండలాల వారిగా రిపోర్టర్లు
కావలెను
సెల్ నెం. 9848895405

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 183 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 12-04 - 2026 పేజీలు : 6 Digital Edition

# అభివృద్ధే సరైన సమాధానం

## టీడీపీ క్యాడర్ తో చంద్రబాబు కాఫీ కబుర్లు..



- క్లీన్ పాలిటిక్స్..పాజిటివ్ ఓటింగ్
- ప్రజల సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగాలి
- ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయాలి
- కార్యకర్తల కోసం ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్'
- శిక్షణా తరగతుల్లో టిడిపి అధినేత చంద్రబాబు



**అమరావతి, ఏప్రిల్ 11**

పాజిటివ్ ఓటు పెరగాలని, క్లీన్ పాలిటిక్స్ మన లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీ కార్యాలయంలో జరుగుతున్న శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. పార్టీ సీనియర్ నేతలతో నేతలు, కార్యకర్తలకు టీడీపీ అధినాయకత్వం శిక్షణ ఇప్పిస్తోంది. శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో కాఫీ తాగుతూ తన అభిప్రాయాలను సీఎం పంచుకున్నారు. రాజకీయాల్లో, పరిపాలనలో గత పరిణామాలు, ప్రస్తుత సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలను కార్యకర్తలకు వివరించారు. క్షేత్రస్థాయిలో వివిధ పథకాలు, కార్యక్రమాల అమలుపైనా నేతలు, కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను... ప్రత్యర్ధి పార్టీ దుర్మార్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశర చేశారు. జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానం ఇస్తుంది. పిచ్చిపట్టినట్లు చేసే

మిగతా 2లో.

## ముగిసిన అమెరికా-ఇరాన్ తొలిదశ చర్చలు

### ఇరాన్ ఆస్తుల విడుదలకు అంగీకారం?

### లెబనాన్ విషయంలో అస్పష్టత




**ఇస్లామాబాద్ : ఏప్రిల్ 11**

అమెరికా-ఇరాన్‌ల మధ్య పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన తొలిదశ చర్చలు ముగిశాయి. శనివారం ఉదయం ప్రారంభమైన ఈ చర్చల ప్రక్రియ రాత్రి పది గంటల వరకు కొనసాగింది. ఉదయం నుండి దఫాల వారీగా ఈ చర్చలు జరిగాయి. రాత్రి భోజనం తరువాత కూడా చర్చలు కొనసాగుతాయని తొలుత వార్తలు వచ్చాయి. అయితే, భోజనం తరువాత ఉదయం నుండి ఏకాభిప్రాయానికి వచ్చిన అంశాల వివరాలకు సంబంధించిన సమాచార పత్రాలను ఇరు దేశాల బృందాలు పరస్పరం మార్చుకుని,చర్చల ప్రకియను ముగించాయి. ఉదయం వేరువేరు గదుల్లో ఉండి పాకిస్తాన్ అధికారుల మధ్య వర్తిత్వంతో చర్చలను జరిపిన ఇరు దేశాల బృందాలు మధ్యాహ్నం నుండి ముఖాముఖి సమావేశమయ్యాయి.

మిగతా 2లో.

## మోడీ నోట మళ్లీ యుసిసి మాట!

-అధికారంలోకి వస్తే బెంగాల్‌లో అమలు చేస్తాం
-ఎన్నికల సభలో ప్రకటన



**జంగీపూర్ : ఏప్రిల్ 11**

ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడి మరోసారి విద్వేష రాజకీయాలకు తెరతీశారు. ఎన్నికలలో లబ్ధి పొందడమే లక్ష్యంగా యూనిఫాం సివిల్‌కోడ్ (యుసిసిసి) అంశాన్ని ప్రస్తావించారు. ముర్షిదాబాద్ జిల్లాలోని జంగీపూర్‌లో శనివారం జరిగిన ర్యాలీలో మోడీ పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ

మిగతా 2లో.

## మోడీ, రాహుల్ సంభాషణ..

- పార్లమెంటు ప్రాంగణంలో అరుదైన దృశ్యం..
- మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి
- పార్లమెంట్ ప్రాంగణంలోని ప్రేరణ స్థల్ వద్ద నివాళి కార్యక్రమం
- కాసేపు పలు విషయాలపై మాట్లాడుకున్న మోదీ, రాహుల్



**న్యూఢిల్లీ : ఏప్రిల్ 11**

దేశ రాజకీయాల్లో ఉప్పు- నిప్పులా ఉండే ప్రధానమంత్రి మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రాంగణంలో ఒకరినొకరు పలకరించుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఈరోజు మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతిని పురస్కరించుకుని పార్లమెంట్ లోని 'ప్రేరణ స్థల్' వద్ద ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో ఈ అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. తొలుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పూలే విగ్రహానికి నివాళు లర్పించగా... అనంతరం ప్రధాని మోదీ, స్పీకర్ ఓం బిర్లా, రాహుల్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

మిగతా 2లో.

## న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది

### హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి



2లో.

## ప్రేమోన్మాదిపై పోలీసుల కాల్పులు



2లో.

- కడప జిల్లాలో కలకలం...
- ఖాజీపేట విద్యార్థిని హత్య కేసు నిందితుడిపై కాల్పులు
- పోలీసుల నుంచి తప్పించుకునేందుకు యత్నించిన వెంకటేశ్
- నిందితుడి దాడిలో ఇద్దరు పోలీసులకు గాయాలు
- మోకాలి కింద కాల్పులు జరిపిన సీఐ వంశీధర్

## వేసవి సెలవుల్లో విద్యార్థులకు డ్రై రేషన్

### సీమ జిల్లాల్లోని కరువు ప్రాంతాలకు ప్రాధాన్యం



**అమరావతి, ఏప్రిల్ 11**

ఆంధ్రప్రదేశ్‌లో వేసవి సెలవుల కారణంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిలిచిపోకుండా, కూటమి ప్రభుత్వం 'డ్రై రేషన్' పంపిణీకి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులు వేసవి సెలవుల్లో పౌష్టికాహారానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ఏపీ కూటమి ప్రభుత్వం ఈ వినూత్న నిర్ణయం తీసుకుంది. సాధారణంగా పాఠశాలలు ఉన్నప్పుడు మధ్యాహ్న భోజనం అందుతుంది,

## దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

- నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం
- 2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు
- 42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్
- బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం
- పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి



**హైదరాబాద్, ఏప్రిల్**

కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్ధకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణలో తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని తెలిపారు.

# ముగిసిన అమెరికా-ఇరాన్ తొలిదశ చర్చలు

మొదటిపేజీ తరువాయి

ఇలా ఉన్నతస్థాయిలో అమెరికా-ఇరాన్‌ల మధ్య ముఖాముఖీ చర్చలు జరగడం 1979 ఇస్లామిక్ విప్లవం తరువాత ఇదే మొదటిసారి! విశ్వసనీయ వర్గాలను ఉటంటకిస్తూ ఈ చర్చల్లో కొంత పురోగతి ఉన్నట్లు 'అల్‌జజీర' వార్తా సంస్థ తెలిపింది. ఖతార్‌తో పాటు వివిధ ఇతర దేశాల్లో స్థంభింపచేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేయడానికి అమెరికా అంగీకరిచినట్లు చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు తెలిపారని సంస్థ పేర్కొంది.ఒక్క ఖతార్‌లోనే దాదాపు 55 వేల కోట్ల రూపాయల ఆస్తులను విడుదల చేయడానికి అమెరికా అంగీకరించినట్లు సమాచారం. వివిధ ఇతర దేశాల్లో కూడా చమురు విక్రయాల ద్వారా లభించిన మొత్తం అమెరికా ఆంక్షల కారణంగా స్తంభించిపోయి ఉంది. ఇప్పుడు ఆ మొత్తాన్ని విడుదల చేయడానికి అంగీకరించినట్లు చెబుతున్నారు. అరుతే, అమెరికా నుండి ఎటువంటి ప్రకటన రాలేదు. అదే సమయంలో చర్చల వివరాలను, సాధించిన ఫలితాలను రాత్రి 12 గంటల వరకు కూడా ప్రకటించలేదు. అదే సమయంలో లెబనాన్‌పై కాల్పుల విరమణకు చర్చల్లో ఇరాన్ పట్టుబట్టినప్పటికీ అమెరికా స్పందన, దానిపై ఇరాన్ వైఖరి ఏమిటన్నది తెలియరాలేదు. మరోవైపు చర్చలు జరుగుతున్న సమయంలో కూడా ఇజ్రాయల్ లెబనాన్‌పైకాల్పులు కొనసాగించింది.

**తొలుత పాక్ ప్రధానితో భేటీ**

ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ నేతృత్వంలోని అమెరికా బృందం, పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘెర్ గలిబాఫ్ నేతృత్వంలోని ఇరాన్ ప్రతినిధి బృందం తొలుత పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో విడివిడిగా భేటీ అయ్యాయి. అనంతరం ఇస్లామాబాద్ నగరంలోని ఒక ఫైవ్ స్టార్ హోటల్ వేదికగా అమెరికా, ఇరాన్ ప్రతినిధుల మధ్య చర్చలు ప్రారంభమైనాయి. తొలుత వేర్వేరు గదుల్లో కూర్చున్నారు. వారు పాకిస్తాన్ అధికారుల ద్వారా పరస్పరం సందేశాలను ఇచ్చి పుచ్చుకున్నారు. మధ్యాహ్నం భోజన విరామ అనంతరం ముఖాముఖి సమావేశమయ్యారు.

**అమెరికా, ఇరాన్ ప్రతినిధులు వీరే**

అమెరికా ప్రతినిధి బృందంలో వైస్ ప్రెసిడెంట్ జె.డి వాన్స్, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సలహాదారు, అల్లుడు జేర్డ్ కుష్నెర్ ఉన్నారు. ఇక ఇరాన్ ప్రతినిధి బృందంలో ఆ దేశ పార్లమెంటు స్పీకర్ మహ్మద్ బాఘెర్ ఘాలిబాఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి ఉన్నారు. అమెరికా ప్రతినిధి బృందం ప్రత్యేక విమానంలో శనివారం తెల్లవారుజామునే ఇస్లామాబాద్‌కు చేరుకుంది. ఇక ఇరాన్ ప్రతినిధులతో కూడిన విమానం శుక్రవారం రాత్రి పాకిస్తాన్ గగనతలంలోకి ప్రవేశించగానే, దాని చుట్టూ యుద్ధ విమానాలను మోహరించి ఎయిర్‌బోర్న్ వార్నింగ్ అండ్ కంట్రోల్ సిస్టమ్(అవాక్స్)తో పాకిస్తాన్ వాయుసేన భద్రతను కల్పించింది. ఇరాన్ విమానం ఇస్లామాబాద్‌కు చేరుకునే వరకు ఇదే విధమైన పకడ్బందీ పహారాను అందించారు.

# న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది

## హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

**విశాఖపట్నం, ఏప్రిల్ 11:** చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. పబ్లిక్ ప్రాసిక్యూషన్ అంటే ఒక గౌరవమని ఉద్ఘాటించారు. పోక్సో కేసుల్లో బెయిల్ రాకుండానే శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పని చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, బానిస




కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం, 1976పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా హోంమంత్రి అనిత, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ రామకోటేశ్వరరావు, 200 మంది ప్రాసిక్యూషన్ అధికారులు పాల్గొన్నారు. వివిధ కేసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడేది ఈ వర్క్‌షాప్ అని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ ట్రేస్‌లో భాగంగా 900 మంది పిల్లలను రక్షించామని వివరించారు. వివిధ దేశాల్లో చిక్కుకున్న180 మందిని కూడా రక్షించామని తెలిపారు. పోలీస్ శాఖలో కూడా నూతన టెక్నాలజీతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ పటిష్ఠంగా ఉంటేనే.. ప్రజాస్వామ్యం పటిష్ఠంగా ఉంటుందని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

# ప్రేమోన్మాదిపై పోలీసుల కాల్పులు

## కాల్పుల్లో నిందితుడు వెంకటేశ్ కాలుకు గాయాలు

**కడప, ఏప్రిల్ 11**

ఖాజీపేట విద్యార్థిని రామకీర్తనను చంపిన ప్రేమోన్మాది వెంకటేష్‌పై పోలీసులు కాల్పులు జరిపారు. నిందితుడిని మైదుకూరు నుంచి తీసుకెళుతుండగా.. బాసాపురం చెక్‌పోస్ట్ దగ్గర పారిపోయేందుకు ప్రయత్నించాడు. పోలీసులు అతడిని అడ్డుకోవటంతో వారిపై దాడి చేశాడు. ఈ దాడిలో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే సీఐ వంశీధర్ నిందితుడిపై కాల్పులు జరిపారు. దీంతో నిందితుడి కాలికి గాయం అయింది. పోలీసులు అతడిని కడప రిమ్స్‌కు తరలించారు. కడప జిల్లాలోని ఖాజీపేట మండలం ఆంజనేయకొట్టాలు గ్రామానికి చెందిన ఆవుల వెంకటేశ్ అనే యువకుడు, అదే మండలం ఖాజీపేట అగ్రహారానికి చెందిన రామకీర్తనను కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ఆమెను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసేవాడు. ఇందుకు బాలిక నిరాకరించడంతో ఆమెపై కక్ష పెంచుకున్నాడు. సరైన



సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నాడు. శుక్రవారం మధ్యాహ్నం బాలిక ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అక్కడికి వెళ్లాడు. పెళ్లి చేసుకోమంటూ ఒత్తిడి తెచ్చాడు. బాలిక ఇందుకు ఒప్పుకోకపోవటంతో ఆగ్రహానికి గురయ్యాడు. వెంటతెచ్చుకున్న కత్తితో ఆమెపై దాడికి దిగాడు. బాలిక గొంతు కోసి అక్కడినుంచి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న బాలిక తండ్రి శ్రీనివాసులు హుటాహుటిన ఇంటికి వెళ్లాడు. తీవ్ర రక్తస్రావంతో కుప్పకూలిన ఆమెను చేతులతో మోసుకొని వాహనంలోకి చేర్చాడు. కూతురిని కడప రిమ్స్‌కు తరలించే ప్రయత్నం చేశాడు. కొనఊపిరితో ఉన్న బాలిక వెంకటేశ్‌తో పాటు ప్రవీణ్ అనే వ్యక్తి పేరును తండ్రికి చెప్పింది. మార్గం మధ్యలో చెన్నూరు వద్ద ప్రాణాలు కోల్పోయింది.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

మొదటిపేజీ తరువాయి

కుల గణన చేయకుండా నియోజకవర్గాల విభజన చేపడితే ఫలితం మరోరకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నాయని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపేనా ఒక రూపాయి కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి 37 పైసలు మాత్రమే వస్తుందని, తమిళనాడు నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 29 పైసలు, కేరళ నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 61 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరాది బీహార్ నుంచి కేంద్రానికి రూపాయి వెళితే తిరిగి కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి 6.53 రూపాయలు వెళుతున్నాయని, ఉత్తరప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి పన్నుల వాటాల రూపంలో 2.17 రూపాయలు వెళుతున్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల జరుగుతున్న వివక్ష, కేంద్రం ఉద్యమాలను కట్టడి చేస్తున్న తీరు, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఃయోజకవర్గాల పునర్విభజనలో కుల గణన ను పరిగణలోకి తీసుకోకపోతే యావత్ భారత దేశంలోని బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని, మనకోసం మనం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో పెద్ద ఎత్తున ప్రజలే కేంద్రంగా నిధులు కేటాయించింది ఇదే జరిగితే తమకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని భావించి రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తుల పునరేకికరణ ప్రయత్నం జరుగుతుందని డిప్యూటీ సీఎం



హెచ్చరించారు. బహుజనులు ఏకం కావాలి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ అమల్లోకి తీసుకువచ్చింది బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేసినప్పుడే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎన్ని అవాంతరాలు వచ్చినా నిటారుగా నిలబడుతుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

భారతదేశంలో కులం అనేది వాస్తవం అధికారంలోకి రాగానే కుల సర్వే చేపడతామని మా నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల సర్వే చేసి రాష్ట్రంలో 56? మంది బీసీలు ఉన్నారని తమ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పిందని తెలిపారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు కుల సర్వే చేశారు ఆ తర్వాత దేశంలో కుల సర్వే చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కుల సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపాం, ఆయన కేంద్ర ప్రభుత్వానికి పంపగా అక్కడ బిల్లు పెండింగ్ లో ఉందని తెలిపారు. మహాత్మ పూలే ఆలోచనలను ఏ చిన్న అవకాశం దక్కిన, ప్రతి సందర్భంలో పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కుల వివక్ష, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కుంగిపోకుండా తట్టుకొని నిలబడాలి అని ఆచరించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడ్డారు అందుకే మహాత్మా పూలే మహానుభావుడు అయ్యారు అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓసి అన్ని వర్గాల పిల్లలు 12వ తరగతి వరకు ఒకే చోట చదువుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ 200శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని, మన బిడ్డలు ఎవరు అర్ధాకలితో ఉండకూడదనే మంచి ఉద్దేశంతో ప్రతిరోజు నాణ్యమైన డైట్ ను అందించడమే కాదు వాటిని పర్యవేక్షించేందుకు చీఫ్ సెక్రటరీ నుంచి మండల స్థాయి అధికారి వరకు సీఎం నుంచి సర్పంచి వరకు గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు సందర్శించాలి అవసరమైతే అక్కడే నిద్రించాలని నిబంధన పెట్టి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు. జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం పథకం ప్రారంభిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో 15 కోట్లతో సకల సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ఉచితంగా విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు.

# అభివృద్ధే సరైన సమాధానం



మొదటిపేజీ తరువాయి

మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు. అభివృద్ధి అనేది ఒకచోట ఆగేది కాదు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుందని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి ఇ3 కార్యక్రమం అమలు చేస్తామని ప్రకటించారు. 'క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాం... క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నాం... క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా కార్యకర్తలు పని చేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేయాలని... పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి... గతానికంటే టీడీపీ ఓట్ బ్యాంక్ పెరగాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని నేతలకు తెలియజేశారు. పార్టీ నేతలు, కార్యకర్తల కోసం ఇ3 ప్రొగ్రాం తీసుకొస్తామని చెప్పారు. నీతి, నిజాయితీలతో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్' కార్యక్రమం చేపడతామన్నారు. 'నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచన చేశానో... టీడీపీ కుటుంబం కోసం అదే విధంగా ఆలోచన చేస్తున్నా' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# మోదీ, రాహుల్ సంభాషణ..

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో ప్రధాని మోదీ పార్లమెంట్ ప్రాంగణానికి చేరుకోగానే సమయానికే రాహుల్ గాంధీ అక్కడకు చేరుకున్నారు. వాహనం దిగి వచ్చిన మోదీకి రాహుల్ మర్యాదపూర్వంగా నమస్కరించారు. అనంతరం ఇద్దరూ కాసేపు పలు విషయాలపై ముచ్చటించుకున్నారు. ప్రధాని ఏదో అడుగుతుండగా రాహుల్ దానికి సమాధానం ఇస్తున్నట్లుగా ఉన్న ఈ దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్రస్థాయిలో రాజకీయ వాగ్యుద్ధం నడుస్తున్న తరుణంలో, పార్లమెంట్ సాక్షిగా ఇద్దరు అగ్రనేతలు ఇలా సౌహార్దపూర్వక వాతావరణంలో మాట్లాడుకోవడం విశేషం. సభలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నప్పటికీ, దేశం గర్వించదగ్గ మహాత్ముని జయంతి వేడుకల్లో రాజకీయ విభేదాలను పక్కన పెట్టి కలిసి కనిపించడం ప్రశంసనీయం.

# వేసవి సెలవుల్లో విద్యార్థులకు డ్రై రేషన్

మొదటిపేజీ తరువాయి

కానీ సెలవుల్లోనూ వారి ఇంటికే రేషన్ పంపే డ్రై రేషన్ కార్యక్రమాన్ని తొలిసారిగా ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్రంలోని కరువు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు సెలవుల్లో పౌష్టికాహార లోపానికి గురికాకుండా చూడటమే ఈ పథకం లక్ష్యం. ముఖ్యంగా అనంతపురం, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప, ప్రకాశం జిల్లాల్లోని 51 కరువు మండలాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎంపిక చేసిన కరువు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 9 తరగతులు పూర్తి చేసిన విద్యార్థులందరికీ ఈ డ్రై రేషన్ అందజేస్తారు. ప్రాథమిక స్థాయి (1-5 తరగతులు) ఉన్నత పాఠశాల స్థాయి (6-9 తరగతులు) విద్యార్థులకు ఈ డ్రై రేషన్ అందిస్తున్నారు. ప్రతి విద్యార్థికి సెలవుల కాలానికి సరిపడా కింది వస్తువులను పంపిణీ చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాల పిల్లలకు 4 కిలోలు, ఉన్నత పాఠశాల పిల్లలకు 6 కిలోల సన్నబియ్యం అందిస్తారు. ఒక్కో విద్యార్థికి 35 కోడిగుడ్లు, పోషకాల కోసం 21 చిక్కీలు ఇస్తారు. సరుకుల పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. విద్యార్థి లేదా వారి తల్లిదండ్రుల ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ లేదా క్షిఖ ధ్రువీకరణ ద్వారానే సరుకులు అందజేస్తారు. పంపిణీ పూర్తయిన వెంటనే ఆ వివరాలను ప్రభుత్వం కేటాయించిన మొబైల్ యాప్‌లో అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఎంఈఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ ప్రక్రియను నేరుగా పర్యవేక్షిస్తారు. సెలవుల్లోనూ విద్యార్థుల ఆరోగ్యం, పోషణ బాధ్యతను స్వీకరించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ నిర్ణయం వేలమంది విద్యార్థుల కుటుంబాలకు పెద్ద ఊరటనిస్తోంది.

# మోడీ నోట మళ్లీ యుసిసి మాట!

మొదటిపేజీ తరువాయి

ఆయన బెంగాల్‌లో బెంగాలీయులు మైనార్టీలుగా మారుతున్నారని చెప్పారు. దీనిని తాము ఎటువంటి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని చెప్పారు. అందుకే యుసిసిని అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకునే బిజెపి మ్యానిఫెస్టోలోనూ ఈ అంశాన్ని పొందు పరిచినట్లు చెప్పారు. బెంగాల్‌లోని ప్రస్తుత టిఎంసి ప్రభుత్వం,. దాని అధినేత మమతా బెనర్జీ చొరబాటు దారుల మద్దతుపై ఆధారపడుతున్నారని ఆయన అన్నారు. అటువంటి వారందరిని గుర్తించి వెనక్కి పంపివేస్తామని అన్నారు. 'మహా జంగిల్ రాజ్' పాలనకు ముగింపు పలకడానికే యుసిసి అంశాన్ని మ్యానిఫెస్టోలో కూడా చేర్చామని, తృణమూల పాలన అంతానికి అది ఒక రోడ్‌మ్యాప్ అని చెప్పారు. మమత బెనర్జీ తన పాత నినాదం 'మా-మాటి-మానుష్'ను విడిచిపెట్టేశారని, చొరబాటు దారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో వేగంగా జనాభా పెరుగడమే దీనికి నిదర్శనమని చెప్పారను.

# జెఇఇ మెయిన్ తుది విడత ఆన్‌లైన్ పరీక్షల ప్రాథమిక 'కీ' విడుదల

**న్యూఢిల్లీ : ఏప్రిల్ 11**



దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన జెఇఇ మెయిన్ (2026) తుది విడత ఆన్‌లైన్ పరీక్షల ప్రాథమిక 'కీ' విడుదలైంది. ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు ఈ పరీక్షలు జరిగాయి. తాజాగా జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టిఎ) పేపర్-1 పరీక్షకు సంబంధించిన ప్రొవిజినల్ ఆన్సర్ 'కీ', రెస్పాన్స్ షీట్లను శనివారం రాత్రి విడుదల చేసింది. ఈ కీపై ఈ నెల 13వ తేదీ రాత్రి 11:50 గంటల వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపింది. ఈ అభ్యంతరాలను నిపుణుల కమిటీ పరిశీలించిన అనంతరం తుది 'కీ'తో పాటు అభ్యర్థులు సాధించిన మెరుగైన స్కోరును పరిగణనలోకి తీసుకొని ఫైనల్ ర్యాంకులను ప్రకటించనుంది. ఈ ఏడాది జెఇఇ మెయిన్ తుది విడత పరీక్షలకు దాదాపు 11.23 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 11.06 లక్షల మంది పేపర్ -1 (బిఇ/బిటెక్) పరీక్ష రాయగా.. దాదాపు 55 వేల మంది పేపర్-2 (బిఆర్‌కె, బి ప్లానింగ్) పరీక్షకు హాజరయ్యారు. జెఇఇ మెయిన్ పేపర్-1 ఫలితాలను ఈ నెల 20 నాటికి ప్రకటించే అవకాశం ఉన్నట్లు ఇటీవల ఎన్‌టిఎ ఓ ప్రకటనలో తెలిపింది.

## నాగులవంచ గ్రామంలో మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం.



-ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఆధ్వర్యంలో..

**చింతకాని ఏప్రిల్ 11ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు**

చింతకాని మండల పరిధిలోని ఈ రోజు సాయంత్రం నాగులవంచ పిఎసిఎస్ సంఘం పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం (మార్క్ఫెడ్)ను ఏఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబటి వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ, ప్రత్యేక విజ్ఞప్తి మేరకు డిప్యూటీ సీఎం గారు నాగులవంచ పిఎసిఎస్ కు మార్క్ఫెడ్ కేంద్రం మంజూరు చేశారని తెలిపారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ మార్క్ఫెడ్ కేంద్రంలో తమ పంటను అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని త్వరలోనే పిఏ సి ఎస్ పరిధిలో మరికొని కొనుగోలు కేంద్రలు ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈఓ శ్రీనివాసరావు, నాగులవంచ సర్పంచ్ నారగాని రాంబాయి, రేపల్లెవాడ సర్పంచ్ మడుపల్లి అంబిక, సీతంపేట సర్పంచ్ ఆళ్ల మణ్ణి, చిన్నమండవ సర్పంచ్ పర్స రామచంద్రరావు, ఒబెనబోయిన లక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, నాగులవంచ ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్, రైల్వే కాలనీ ఉప సర్పంచ్ బండి నరేష్, పాతర్లపాడు ఉప సర్పంచ్ సురేష్, సొసైటీ మాజీ చైర్మన్ నల్లమోతు శేషగిరిరావు,దేవాలయ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, నాయకులు బొర్ర ప్రసాదరావు, అలస్యం బసవయ్య, నారగాని శ్రీనివాసరావు, వెచ మంగయ్య, తొటకూరి వెంకటనరసయ్య, అలస్యం రవి, తేలుకుంట్ల శ్రీనివాసరావు, ఆళ్ల పానకాలు మద్దినేని నాగేశ్వరావు తాళ్లూరి యాదగిరి నున్న రామకోటయ్య అంబటి రాంబాబు సామినేని బాబురావు ,ఎటుకూరి రవి,అంబటి లచ్చయ్య,చిన్న భాస్కర్ లక్ష్మీపతి అంబటి శాంతయ్య, ఆలస్యం శ్రీనివాసరావు సొసైటీ సిబ్బంది కెనడీ, భార్గవ మరియు రైతులు సహకార సంఘము సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్యాస్ కోసం మండుటెండలో పడి కాపుల కాస్తున్న వినియో గదారులు పట్టించుకోని అధికారులు,బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్నారు అని విశ్వాసనీయ సమాచారం






**కల్లూరుఏప్రిల్ 11 ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి**

కల్లూరు పట్టణ కేంద్రంలో గల జే ఎస్ ఆర్ గ్యాస్ కంపెనీ నిర్వాహకులు, సిబ్బంది గ్యాస్ కస్టమర్లకు నరకం చూపిస్తున్నారు. 50 న్నుండి 100 కుపన్లు ఇచ్చి మామ అనిపిస్తు న్నారు అని వినియోగదారుల ఫిర్యాదు. మధిర రోడ్డులో గల మరో గ్యాస్ సంస్థ నిర్వాహకులు ( లక్ష్మీ ఏజెన్సీ) తెల్లవారు జామును సుమారుగా 4 గం. లకే సిబ్బంది షాపు తెరసి కస్టమర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సిలిండర్లు అందిస్తుంటే జే ఎస్ ఆర్ గ్యాస్ నిర్వాహకులు మాత్రం ఉదయం 10:00 గం. లకు వచ్చి ఓ టి పి రావడం లేదు, కే వై సి లేదు, ఒకవేళ రెండు ఉన్నవాళ్ళకు వేలిముద్రలు వేయాలంటూ గంటల తరబడి క్యూ లైన్ లో ఉన్న కస్టమర్లను ఇళ్లకు పంపిస్తున్నారంటూ అనేక మంది కస్టమర్లు ఆరోపిస్తున్నారు. కనీసం గ్యాస్ సిలిండర్ కస్టమర్లకు ముందు టెండర్లు అలా క్యూలో నిలబడి ఉండటం దారుణం అంతేకాకుండా కనీసం అధికమైన ఉష్ణోగ్రతలు ఉండటం వలన నేడ కోసం టెంట్ కూడావేయకపోవడంవిశేషం. తాము తెల్లవారు జామున వస్తె ఇక్కడ సిబ్బంది మాత్రం ఉదయం 10:00 గంటలకు వచ్చి నిర్లక్ష్యంగా కస్టమర్లతోదురుసుగా మాట్లాడు తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముచ్చవరం రోడ్డులో గల గ్యాస్ ఏజెన్సీ నుండి రాత్రి వేళల్లో కల్లూరు పట్టణానికి చెందిన కొందరు హోటల్ యజమానులు ఆటోల్లో గ్యాస్ సిలిండర్లు తీసుకుంటునట్లు విశ్వసనీయ సమాచారం. ఇకనైనా సివిల్ సప్లయ్ అధికారులు, కల్లూరు మండల రెవిన్యూఅధికారులు ఇట్టి విషయంపై దృష్టి సారించాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

## క్షయ వ్యాధి క్రమం తప్పకుండా మందులు వాడితే పూర్తిగా తగ్గే జబ్బు అపోహలు వీడి అవగాహన పెంచుకోండి.

-చింతకాని ఏప్రిల్ 11ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు

చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండలంలోని పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ లో క్షయ వ్యాధి క్యాంపు గ్రామ సర్పంచ్ వత్సవాయి పద్మ గారు ప్రారంభించదశీ జరిగినది. ఈ సందర్భంగా డా. అల్తాఫ్ మాట్లాడుతూ..ఈ క్యాంపు గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అలాగే గ్రామ ప్రజలకు క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, మరియు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి వివరించారు.

క్షయ వ్యాధిపై ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదని, ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు.

క్షయ వ్యాధి పూర్తిగా నయం అయ్యే జబ్బు అని, దీనికి సంబంధించిన పరీక్షలు మరియు మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నదని తెలిపారు.

సమాజంలో ప్రతి ఒక్కరూ క్షయ నిర్మూలనకు కృషి





చేయాలని, ప్రతి గ్రామపంచాయతీని క్షయ రహిత గ్రామ పంచాయతీగా తీర్చి దిద్ది ,మార్చాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో క్షయ వ్యాధిపై ఉన్న భయాలు, అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

ప్రతి గ్రామంలో క్షయ నిర్ధారణ క్యాంపులు నిర్వహిస్తూ, పోర్టబుల్ ఎక్స్-రే ద్వారా పరీక్షలు కూడా చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వత్సవాయి పద్మ జానకి రాములు గారు,డా. అల్తాఫ్ గారు, టిబి సూపర్వైజర్ ఇమా మ్, ఎస్ టి ఎల్ ఎస్ మహేష్ ఎక్స్-రే టెక్నీషియన్ కనుక రావు,ఏఎన్ఎం సంధ్య ఆశా కార్యకర్తలు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## టీక పడుతూనే -సంపూర్ణ ఆరోగ్యం



**చింతకాని ఏప్రిల్ 11ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు**

చింతకాని మండల పరిధిలోని తిర్లాపురం అంగన్వాడి లో పిల్లలు సురక్షితంగా ఆరోగ్యంగా ఉండాలంటే టీకాలు వేయించడం చాలా ముఖ్యం. పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయడం వల్ల అలెర్జీలు,అనారోగ్య సమస్యలు వంటివి దరిచేరకుండా ఉండేందుకు తోడ్పడతాయి. పిల్లల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. చిన్న వయసులోనే వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉండటంతో, వారిని రక్షించేందుకు టీకాలు వేయడం అత్యంత కీలకం. టీకాలు శరీరానికి వ్యాధి యాంటీజెన్స్ను పరిచయం చేస్తాయి. దీని ద్వారా రోగనిరోధక వ్యవస్థ యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తూ, భవిష్యత్తులో ఆ వ్యాధులతో పోరాడే శక్తిని పెంపొందిస్తుంది. ఇలా చిన్నప్పుడే వేసే టీకాలు పిల్లల శరీరాన్ని బలపరుస్తూ, భవిష్యత్తులో తీవ్రమైన అనారోగ్యాలనుంచి రక్షిస్తాయి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, ఏఎన్ఎం రాజ్యం, నరసింహారావు, ఆశ వర్కర్ రాణి, అంగన్వాడి టీచర్ సీతా నాగరత్నం, అంజమ్మ, గర్భిణి స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచ గ్రామంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### - మధిర నియోజకవర్గ స్వేరో ఆధ్వర్యంలో...

**చింతకాని ఏప్రిల్ 11ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు**

చింతకాని మండలం పరిధిలో నాగులవంచ గ్రామంలో శనివారం నాడు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధిరస్వేరో ఇంచార్జ్ సోమపొంగు శ్యామ్ సుందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఏప్రిల్ 11, 1827న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారు. మరియు విద్యావేత్త. అణగారిన వర్గాలు, దళితులు మరియు స్త్రీల విద్య, హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు.



1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించి, 1873లో "సత్యశోధక్ సమాజ్"ను స్థాపించి సామాజిక సమానత్వం కోసం పోరాడారు. సామాజిక కృషితో కుల వివక్షకు వ్యతిరేకంగా, శూద్ర, దళిత వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు. స్త్రీ విద్యతో భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి స్త్రీల చదువు కోసం పాఠశాలలు స్థాపించారు. సామాజిక సేవల కారణంగా ప్రజలు ఆయన్ను "మహాత్మ" (మహాత్ముడు) అని పిలుచుకున్నారు. ఆయన వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారు మరియు అంటరానితనం నిర్మూలనకు ఎంత కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ స్వేరో ఇంచార్జ్ సోమపొంగు శ్యామ్ సుందర్,తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, రైతు ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు కోలేటి నాగేశ్వరావు, చింతకాని మండల బిజెపి అధ్యక్షుడు కొండ గోపి, మాతంగి రాజేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలూ.! కొనుగోలు కేంద్రాలను సందర్శించండి



కోదాడ ఏప్రిల్ 11 ప్రజా వేదిక ప్రతినిధి:

ఎమ్మెల్యేలు వారివారి నియోజకవర్గాల్లో కొనుగోలు కేంద్రాలను సందర్శించి ప్రత్యక్షంగా రైతులు పడుతున్న అగచాట్లను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. పేపర్లలోనే తప్ప వాస్తవంగా రాష్ట్రంలో ఎక్కడా కొనుగోలు కేంద్రాలు పూర్తిగా ప్రారంభం కాలేదని, అక్కడక్కడ కొబ్బరికాయలు కొట్టిన కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు మొదలు పెట్టిన దాఖలాలు లేవని ఆరోపించారు. ఎమ్మెల్యేలు రైతాంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసి, కమిషన్లు వచ్చే కాంట్రాక్టు పనుల మీదనే శ్రద్ధ పెట్టి సంపాదన కోసం పరుగులు తీస్తున్నారని విమర్శించారు. రైతాంగం ఓప్రక్క అకాల వర్షాల భయంతో, మరోప్రక్క మిలర్ల, కమిషన్ ఏజెంట్ల దోపిడితో ఉక్కిరిబిక్కిరి అవుతున్నా ఎమ్మెల్యేలు తొంగికూడా చూడటం లేదని మండి పడ్డారు. కనీసం రాబోయే నెల రోజులైనా హైదరాబాద్ ను వదిలి పెట్టి ఎమ్మెల్యేలు వారివారి నియోజకవర్గాలోనే ఉండి ప్రతిరోజూ కొనుగోలు కేంద్రాలను, మిల్లులను సందర్శించాలని డిమాండ్ చేసారు. రైతాంగం చేసే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు విచారించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని రైతాంగానికి న్యాయం చేయాలని కోరారు.

## నవయుగ వైతాళికుడు బిమహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

**అనంతగిరి ఏప్రిల్ 11 ప్రజా వేదిక ప్రతినిధి**

మండల పరిధిలోని వాయిల సింగవరం గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలను ఘనంగా బిఆర్ అంబేద్కర్ ధర్మ పోరాట సమితి అధ్యక్షుడు కలకండ భరత్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ

సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, విద్యా హక్కు కోసం, సమానత్వం కోసం జీవితాంతం




పోరాడిన మహోన్నత సంస్కర్తగా ఆయన చిరస్థాయిగా నిలిచారు. మహిళా విద్యకు శ్రీకారం చుట్టి, సామాజిక చైతన్యానికి మార్గదర్శకుడిగా నిలిచిన పూలే ఆలోచనలు నేటికీ సమాజానికి దీపస్తంభంలాంటివి అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ కోశాధికారి ఆకారపు నరేందర్ ఉపసర్పంచ్ కంటూ రమాదేవి నాగేశ్వరరావు వార్డు మెంబర్ లు వీరబోయిన నాగరాజు బొడ్డుపల్లి ప్రవీణ్నందిగామ అశోక్

కలకొండ సైదులు శేఖర్ గుడపూరి కిరణ్ ,బుర్ర సతీష్, గుండ్లపల్లి వెంకటేశ్వర్లు

గద్దె రామారావు శెట్టి కుటుంబరావు శీలం సైదులు బుర్ర చిన్న వెంకన్న గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## తిర్లాపురం గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమం చేపట్టిన గ్రామ సర్పంచ్ వీరబాబు.



**-పశు వైద్య మరియు పశు పశుసంవర్ధక శాఖ పి వి సి నాగులవంచ ఆధ్వర్యంలో....**

**చింతకాని ఏప్రిల్ 11ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు**

చింతకాని మండలం తిర్లాపురం గ్రామంలో శనివారం నాడు గాలి కుట్టు వ్యాధి నివారణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ..గాలికుంటుతో ప్రమాదం

పశువులకు సోకే ప్రధాన వ్యాధుల్లో గాలికుంటు ఒకటి. సకాలంలో వ్యాధి లక్షణాలను గురించి నివారణ చర్యలు చేపట్టకపోతే పశువులు, వాటి పాలు దాగిన దూడలు మృత్యువాత పడే ప్రమాదం ఉంది.నేటి నుంచి మూడు రోజుల వరకు మన గ్రామంలోగాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ చేయడం జరుగుతుంది.వ్యాధి వ్యాప్తి గాలికుంటు వ్యాధి పికోర్నా విరిడే వైరస్ ద్వారా వస్తుంది. పశువులు కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం వల్ల వ్యాప్తి చెందుతుంది. పశువులు అలాంటి ఆహారం, నీరు తీసుకోకుండా పాడి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి. సరైన పద్ధతుల చికిత్స పశువుల నోరు, కాలి గిట్టల మధ్య ఏర్పడిన పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావకంతో శుభ్రంగా కడుగాలి. తరువాత బోరోగ్లిజరిన్ పేస్ట్‌ను పుండ్లపై రాయాలి. పెన్సిలిన్ వంటి యాంటిబయోటిక్ మందులను పశువులకు అందించాలి. హోమియోలోనూ ఈ వ్యాధి నివారణకు మందులు ఉన్నాయి.ప్రతి ఆరు నెలలకోసారి క్రమం తప్పకుండా టీకాను వేయిస్తే గాలికుంటు వ్యాధి సోకదు. వ్యాధి సోకిన గేదె పాలను దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, డాక్టర్ పి. శ్రీనివాస్ , శిల్ప( ఎల్. ఎస్.ఏ) స్టాఫ్ సిబ్బంది, నాగమణి (ఓ.ఎస్ ) ప్రభాకర్(ఓ.ఎస్ ) గోపాలమిత్ర నాదెళ్ల శౌరి, భూషయ్య,హనుమంతరావు సీతారాములు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలి.




**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 11.**

ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని,గోవధను అంతం చేయాలని, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, ప్రతి సంవత్సరం గో గౌరవ దినోత్సవం నిర్వహించి జాతీయ స్థాయిలో గౌరవం ఇవ్వాలని గో మాత గౌరవ ప్రచార యాత్ర నిర్వాహకులు కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 27న జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేయాలని నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల శ్రీనివాస్ రావు,కురియాల చంద్రయ్య,అడపు జై,నరేష్,పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## షైన్ హై స్కూల్ లో జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు



**బోనకల్ ఏప్రిల్ 11 ప్రజావేదిక ప్రతినిధి**

బోనకల్‌స్థానిక షైన్ హై స్కూల్ లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమం సందర్భంగా జ్యోతిరావు పూలే మరియు సావిత్రి భాయ్ పూలే స్త్రీ విద్య కోసం చేసిన కృషి గురించి, నేటి సమాజానికి స్త్రీ విద్య ఎంతో ముఖ్యమని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా విచ్చేసిన పల్లా కొండలరావు చింతల చెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరావు మరియు గుగులోత్ నరేష్ విద్యార్థులకు వివరించారు.సెమినార్ చెప్తున్న సమయం లో పల్లా కొండలరావు అడిగిన ప్రశ్నలకు పిల్లలు చెప్పిన సమాధానాలు అందరిని ఆకట్టుకున్నాయి... విద్యార్థుల నైపుణ్యాన్ని కొండలరావు మెచ్చుకున్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత, అడ్మినిస్ట్రేటర్ దేగల వేలాద్రి, ఉపాధ్యాయులు, భోదనేతర సిబ్బంది,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిమ్మగడ్డ మల్లికార్జున్ కుటుంబాన్ని పరామర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే.





**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 11.**

నిమ్మగడ్డ మల్లికార్జున్ చిన్న కుమార్తె కొంగర నర్మద గత కొద్దిరోజుల క్రితం కన్నుమూసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ తో కలిసి శనివారం హైదరాబాద్ మియాపూర్ లోని నిమ్మగడ్డ మల్లికార్జున్ స్వగృహానికి వెళ్లి శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని,తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.నర్మద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించినట్లు ప్రవీణ్ నాయక్ తెలిపారు.ఎమ్మెల్యే వెంట ఇల్లందు మార్కెట్ చైర్మన్ రాంబాబు,ఉప సర్పంచ్ రావు వీరభద్రరావు,ఎమ్మెల్యే పిఆర్ఓ రాజేష్,నిమ్మగడ్డ రాంబాబు,పెండ్యాల బ్రహ్మయ్య,రాము, పెండ్యాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం,లో నెరవేరిన 20 ఏండ్ల పేదవాడి సొంత ఇంటి కల

**కల్లూరు ఏప్రిల్ 11 ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి**

కల్లూరు మండల పేరువంచ గ్రామం లో నిరుపేద లైన కోట నాగమణి భర్తరాఘవలు(లేటు)ఇటీవల గృహ ప్రవేశం శనివారం కిసర అనిత సత్యనారాయణ రెడ్డి,నూతన ఇందిరమ్మా గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కిసర రవీందర్ రెడ్డి. గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పేదవారి సొతం ఇంటి కల సాకారానికి సహకారం అందించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిబట్టివిక్రమార్క,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రితుమ్మలనాగేశ్వరావు,సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ లకు అయన కృతజ్ఞతలుతెలిపారు.అనంతరం గ్రామ పంచాయితీ కి మొదటి విడత గా మంజూరు చేసిన ఇళ్ళు నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహ ప్రవేశం చేస్తున్న లబ్ధిదారులు కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వివిధ నిర్మాణ దశలో ఉన్న వారు కూడా త్వరగా పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశ పండుగలు చేసుకోవాలని చూచించారు.ప్రజా పాలనా లో ప్రతి పేదవాని ఆత్మగౌరవ ప్రతీక సాకారం దిశగా ఇండ్ల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. లబ్ధిదారులు ఇండ్లు పూర్తి



చేసుకుంటున్న వారి బ్యాంకుఖాతాల్లోడబ్బులుజమఅవుతున్నాయి,కోట్లకుపైగా ఆర్థిక సహాయం జమ చేసి రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నది. పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాల వేడుకలు సాగుతున్నాయి. సొంత ఇల్లు నిర్మించుకోవాలని ప్రతి ఒక్కరి చిరకాల స్వప్నం. ఆ కల సాకారానికి ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూపకల్పన చేసింది. ఇండ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు విడుతల్లో అందజేస్తుంది. 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాల్సి ఉంటుంది. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుంది. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలునిర్మిస్తేలక్షరూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయి అయన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో మాట్లాడి ఏప్రిల్ నెలలో రెండువ విడతలో వచ్చే ఇందరమ్మ ఇళ్ల కంటే మరికొన్ని అదనంగా గ్రామానికి మంజూరు చేయించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.లబ్ధిదారులు కిసర అనిత, కోట నాగమణి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. నా ఇల్లు పూర్తి అయింది. ఎంతో సంతోషంగా ఉంది. సొతం ఇంటి కల సాకారానికి సహకారం అందించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరావు,సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్, గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిసర మధుసూదన్ రెడ్డి,కిసర శ్రీనివాస రెడ్డి,పాశం అప్పయ్య, ఇనపాల రామారావు,అంకిరెడ్డి కృష్ణ రెడ్డి,అంకిరెడ్డి రాఘవరెడ్డి,ఆవల ఏసు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

# అక్షరాస్యతకు జ్యోతిబా పూలే ఎనలేని కృషి.

## -సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ..

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 11.**

మహిళా అక్షరాస్యతకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అని జగ్గుతండా సర్పంచ్ సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ అన్నారు. జ్యోతి బా పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం పంచాయతీలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జయంతి మాట్లాడుతూ మాట్లాడుతూ... మహిళల కోసం సతీ మణి సావిత్రి భాయి పూలే తో కలిసి మొట్ట మొదటి పాఠశాలను నెలకొల్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.

సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం జీవి తాన్ని అంకితం చేసిన మహాయోధుడు అని తెలిపారు. ప్రధానంగా మహిళల విద్యకు ఆయన చేసిన సేవలు అపూర్వమైనవని పేర్కొన్నారు. అణగారి న వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతో సత్యశోధ కు సమాజా న్ని స్థాపించారని గుర్తు చేశారు.ఒక మహాను భావుడిని గుర్తు చేసు కోవడం మాత్రమే కాద ని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం అందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో



ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి,వార్డు సభ్యులు వట్టం సావిత్రి,కంద్రాతి యాకేష్,ఈసం పావని,మక్కల దుర్గారావు,తేజవత్ రాఘవేంద్ర,గ్రామ పంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలు,బీసీ సంఘాల నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన పెద్దినేని.

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 11.**

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు.సమానత్వం, విద్యా విస్తరణ, మహిళల సాధికారత కోసం పూలే చేసిన కృషి నేటికీ



స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పెద్దినేని అన్నారు.

# కల్లూరు మండలం పెద్దకోరుకొండి ఎర్రబోయినపల్లి గ్రామాలలో డి సి ఎం ఎస్ కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం





**కల్లూరు ఏప్రిల్ 11 ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి**

కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి,ఎర్రబోయిన పల్లిలో ణజమీా కొనుగోలు కేంద్రశీను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కల్లూరు మున్సి పల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా చౌదరి, డి సి ఎం ఎస్ సూపర్వైజర్ వినోద్ కుమార్ కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు పెద్దకోరుకొండి సర్పంచ్ దేవరపు నాగమణి సత్యం బాబు, పెద్దకోరుకొండి గ్రామ నాయకులు మాదిరాజు అన్నంరాజు, మచ్చ వెంకటేశ్వ రరావు మరియు ఎర్ర బోయినపల్లి గ్రామనాయకులు పోట్రూ అర్జున్ రావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డపనేని శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.



**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 11.**

బయ్యారం మండలం నర్సాతండా గ్రామపంచాయతీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నర్సతండలో ప్రధానోపాధ్యాయులు భావ్ సింగ్ ఆధ్వర్యంలో సంఘసంస్కర్త, సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలకు ఉద్యమకారుల త్యాగాలను తెలియజేస్తూ వారి పోరాటలను స్ఫూర్తిగా తీసుకోవాలని సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, అంగన్వాడీ టీచర్ సుమిత్ర, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి.



**-సర్పంచ్ సరస్వతి రాందాస్ నాయక్.**

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 11.**

సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సింగారం సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ అన్నారు.జ్యోతి రావు పూలే 200వ జయంతి సందర్భంగా సింగారం పంచాయతి కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సరస్వతి రాందాస్ మాట్లాడుతూ సామజిక చైతన్యం కోసం పూలే చేసిన సేవలు ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చుంచు అనిల్ కుమార్,చెరుకుపల్లి మనీషా అశోక్,బాధవత్ లల్యా నాయక్, గుగులోత్ బద్రు నాయక్,గ్రామ నాయకులు చెరుకుపల్లి రవి, గుగులోత్ మహేష్ నాయక్,గుగులోత్ వెంకటేష్,గుగులోత్ వీరన్న,గుగులోత్ సురేష్,బానోత్ శంకర్, బాబురావు,వంశీ,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండరామాలయంలో రామకోటి ప్రారంభం.

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 11.**



బయ్యారం మండల కేంద్రంలోనీ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో రామకోటి ప్రారంభం రాయడం మొదలైందని ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు శనివారం తెలిపారు.ఈ రామ కోటి రాయాలనుకునే ఆలయానికి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు.రామ రామ అని కోటి సార్లు రాయడాన్నే "రామకోటి" అంటారని, ఈ రెండక్షరాల నామం రాయడం వల్ల ఎన్నో జన్మల పుణ్యం కలుగుతుంది అర్చకులు తెలిపారు.

రామకోటి రాయడం ముక్కోటి ఏకాదశి, ప్రతి నెలలో వచ్చే పునర్వసు నక్షత్రం, ఏకాదశి, పౌర్ణమి లేదా మంగళ, గురువారాల్లో, కార్తీక మాసం, మాఘ మాసం, వైశాఖ మాసాల్లోని ముఖ్యమైన రోజుల్లో రామకోటి రాయడం మొదలుపెట్టే విశేష ఫలాలు అందుతాయని సుదర్శన చార్యులు తెలిపారు.ప్రశాంతమైన వాతావరణంలో కూర్చుని మూడు సార్లు రామా రామా రామా అని నాలుగోసారి రామ అని రాయవలెను, మనసులో ఎటువంటి ఇతర విషయాలు గుర్తుకు రాకుండా రాముని గురించి ఎక్కువగా ఆలోచిస్తూ, రామనామం రాయాలని,రామకోటి పూర్తయ్యేంతవరకు ఆ రామకోటి పుస్తకాలు పూజామందిరంలో ఉంచాలి.రామకోటి పూర్తయిన తర్వాత ఆ పుస్తకాలను పట్టుకుని వెళ్ళి అయోధ్య రామ మందిరంలో సమర్పిస్తామని ఆలయ అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్లా వెంటటేశ్వరరావు,పెద్దినేని వెంటటేశ్వరరావు,బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



## పూలే ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..

**తల్లాడ, ఏప్రిల్ 11, ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి.**

తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి)

పూలే ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగ్యసాములు కావాలని తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు అన్నారు.

శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ కార్యాల ఆవరణలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి)మాట్లాడుతూ.. భేదాలు ఉన్న పరిస్థితుల్లో సామాజిక సంస్కరణలకు పూలే శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. మొదటగా తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యాబోధన చేసి, ఆ తర్వాత ఆమె ద్వారా బాలికల విద్యకు మార్గం సుగమం చేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. ఆ రోజుల్లో కుల వివక్ష కారణంగా అనేక వర్గాల ప్రజలను దేవాలయాలు, పాఠశాలల్లోకి అనుమతించని పరిస్థితులను పూలే ధైర్యంగా ఎదిరించి సమాజంలో మార్పు తీసుకువచ్చారని తెలిపారు. అందుకే



వారి జయంతిని ఘనంగా జరుపుకుంటున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు,గ్రామపంచాయతీ సిబ్బంది, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే నెలనెలా ఉచిత వైద్య శిబిరం

**-100 రూపాయలకే బీపీ షుగర్ గ్యాస్టిక్ మందులు**

**నేలకొండపల్లి ఏప్రిల్ 11 ప్రజా వేదిక న్యూస్**

నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల నెలా వైద్య శిబిరంలో భాగంగా నేడు స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో 40వ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు తెలిపారు శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సీ భారవి ఎంబిబిఎస్ ఎండి డిఎం (జీర్ణకోశ వ్యాధి నిపుణులు), డాక్టర్ పయ్యావుల కిషోర్ కుమార్ ఎంబిబిఎస్, ఎండి, డిఏ (ప్రముఖ వైద్య నిపుణులు), డాక్టర్ జయశ్రీ అడపా ఎంబిబిఎస్, ఎమ్మెస్, ఆప్తమాలజీ, (కంటి వైద్య నిపుణులు), డాక్టర్ పి సుబ్బారావు ప్రముఖ వైద్యులు రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. బీపీ,



షుగర్, జీర్ణకోశ సంబంధిత వ్యాధుల సమస్యలతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడ వైద్య సేవలను ఉచితంగా అందిస్తారన్నారు. బీపీ, షుగర్, గ్యాస్టిక్ వ్యాధులకు సంబంధించి నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందిస్తామన్నారు. షుగర్ టెస్ట్ ముందుగా చేయించుకొని వస్తే వెంటనే మందులు తీసుకోవచ్చున్నారు. వైద్యసేవలు అవసరం ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ కార్యదర్శి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బచ్చలకూరి నాగరాజు..

నేలకొండపల్లి ఏప్రిల్ 11 ప్రజా వేదిక న్యూస్

నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో బలుగూరి ధనరాజు - అరుణ దంపతుల కుమారుని వివాహ వేడుకకు ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, హాజరై నూతన వధూవరులు సంతోష్- తబిత లను ఆశీర్వదించారు...





# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-మంత్రి పొంగులేట శ్రీనివాసరెడ్డి వెల్లడి..**

తిరుమలాయపాలెం ఏప్రిల్ 11 ప్రజా వేదిక

తిరుమలాయపాలెం : ప్రతి పేద కుటుంబం సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శనివారం ఆయన తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ , కల్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని ప్రతి పేద వ్యక్తికి భరోసా, భద్రత కల్పిస్తోందని అన్నారు. గత పదేళ్లుగా అటకెక్కిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పునరుద్ధరించి, మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామని గుర్తుచేశారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీతో పాటు, సన్న వడ్లకు రూ. 500 బోనస్ అందిస్తూ అన్నదాతకు అండగా నిలుస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులు 12 మందికి, 137 మంది లబ్ధిదారులకు రూ. 41.73 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించినట్లు తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని 331 మంది అంగన్వాడీ టీచర్లకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

హైదర్ సాయి పేట గ్రామంలో రూ. 1.35 కోట్ల వ్యయంతో బి.టి. రోడ్డు పనులకు మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రాంతంలో సుమారు రూ. 36.50 కోట్లతో పది అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. అదేవిధంగా మేకలతండా గ్రామంలో జరిగిన బొడ్రాయి ప్రతిష్ట, ముత్యాలమ్మ, అభయ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవాల్లో పాల్గొన్నారు. అలాగే పలు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, ప్రత్యేక అధికారి రమేష్, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డీపీఓ రాంబాబు, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్ , ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

